# 8. తరగతివారీగా సాధించాల్సిన సామర్థ్యాలు / విద్యాప్రమాణాలు

## (సాంఘికశాస్త్రం - 6 నుండి 10 తరగతులు)

### 6వ తరగతి - సాధించాల్సిన సామర్థ్యాలు / విద్యాప్రమాణాలు

I. విషయావగాహన

- దిక్కులు, చిహ్నాలు ఆవశ్యకతను ప్రాముఖ్యతను వివరిస్తారు.
- అక్షాంశాలు, రేఖాంశాల మధ్యగల తేడాలు చెప్పుతారు.
- భారతదేశంలోని పర్వతాలు, పీఠభూములు, మైదానాల గురించి వివరిస్తారు.
- మైదాన, పీఠభూమి, కొండప్రాంతాల ప్రజల జీవన విధానాలను పోల్చుతారు.
- ఆదిమ మానవుల సంచార జీవన విధానాన్ని వర్ణిస్తాడు.
- రైతులు ఒప్పంద వ్యవసాయాన్ని అంగీకరించడానికి కారణాలు చెపుతారు.
- చిన్నరైతు, పెద్దరైతుల జీవన పరిస్థితులను పోల్చుతారు.
- కనీస మద్దతు ధర మార్కెటు యార్డు, భారత ఆహారసంస్థ స్వయం సహాయక బృందాలు వంటి భావనలను వివరిస్తారు.
- గిరిజనుల స్వయంపాలన విధానాన్ని వివరిస్తాయి.
- ఆదిమ మానవుల సంస్కృతి విభిన్న లక్షణాలను గుర్తిస్తూ వారి అభివృద్ధిని వివరిస్తారు.
- పూర్వకాలపు విశాల అభివృద్ధిని వర్ణిస్తాడు.

  ఉదా: వేట - సేకరణ దశ - వ్యవసాయ ప్రారంభ దశ
- మౌర్య సామ్రాజ్య విస్తరణ గురించి వివరిస్తారు.
- వివిధ స్థాయిలలో ఉన్న ప్రభుత్వాలను వర్గీకరిస్తారు.
- గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు నిర్వర్తించే విధుల గురించి వివరిస్తారు.
- తన చుట్టూ వివిధ రూపాలలో ఉన్న మావన జీవన విధానంలోని భిన్నత్వాన్ని వర్ణిస్తారు.
- ఉపాధి, ఆస్తిహక్కు, లింగ వివక్షత, స్త్రీల సాధికారత వంటి భావనలను వివరిస్తారు.

- సింధులోయ నాగరికత నాటి కాలం, వేదకాలం నాటి మతం మధ్యగల పోలికలు, తేడాలు చెబుతారు.
- భక్తి ఉద్యమకారుల బోధనలను వివరిస్తారు.
- స్తూపాలు, చైత్యాలు, విహారాల మధ్యగల తేడాలను చెబుతారు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం

- పేజీనెం. 59లోని "ఒప్పందపు వ్యవసాయంలో .... పెట్టుబడులను తిరిగి తీసుకుంటాయి" పేరాను చదివి కంపెనీ నిబంధనలు పద్ధతులపై వ్యాఖ్యానిస్తారు.
- పేజీ నెం. 106లోని "భారతదేశంలో కోట్లాది .... అవకాశాలు తక్కువ" పేరాను చదివి తన సమర్థతను తెలుపుతాడు.
- పేజి నెం. 138లోని "కొన్ని కుటుంబాలలో చిన్నారి బాలికలకు ....... ఇటీవలి కాలంలో బాగా తగ్గిపోతున్నది" పేరాను చదివి అర్థం చేసుకుని బాలికల పట్ల వివక్షత చూపకూడదనే విషయంతో ఏకీభవిస్తాడు.

## III. సమాచార నైపుణ్యాలు

- పాఠశాలకు వివిధ దిక్కులలో ఏమోన్నాయో పట్టిక రూపంలో తయారు చేస్తారు.
- భూస్వారూపాలలో ఉండే నేలల రకాలు, పంటలు, వ్యవసాయేతర పనుల గురించి పట్టిక తయారుచేస్తారు.
- పిల్లలు రాసిన జవాబులు కేవలం టిక్ కొట్టడం గాకుండా, పిల్లలు స్వంతంగా రాసిన వాటిని సరిచేసి ఉండాలి.
- పేజి నెం. 65లోని ఇంట్లో ఉపయోగిస్తున్న వివిధ వస్తువుల పట్టికను పూరిస్తారు.
- పేజి నెం. 138లోని పట్టికను, బార్‌గ్రాఫ్‌ను విశ్లేషిస్తారు.
- వివిధ మతాల ఆచార సంప్రదాయాలను గురించిన సమాచారాన్ని సేకరిస్తారు.
- వివిధ మతాల ప్రార్థనా మందిరాల చిత్రాలను సేకరించి ఆల్బమ్ తయారుచేస్తారు.
- విద్యార్థులు వారికి అందుబాటులో ఉన్న వివిధ రకాల వస్తువుల ధరలను సేకరిస్తారు, విశ్లేషిస్తారు.
- వివిధ రంగాలలో పని చేస్తున్న వారి కూలీల వివరాలను సేకరిస్తారు.

- రైతు బజారులను సందర్శించి అక్కడి ధరల పట్టికను నమోదు చేసుకుని విశ్లేషిస్తారు.
- స్థానిక సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని పట్టిక రూపంలో రాస్తారు.

## IV. సమకాలీన / సామాజిక అంశాల పట్ల ప్రతిస్పందన

- స్థానికంగా భూసారం తగ్గిపోవడానికి కారణాలను వివరిస్తారు.
- స్థానికంగా భూగర్భజలాలు తగ్గిపోవడానికి గల కారణాలు చెబుతారు. ఇలాగూ తగ్గిపోతూ ఉంటే ఏర్పడే పరిమాణాలను ఊహించి చెబుతారు.
- ఆదిమ మానవుల జీవన విధానాన్ని నేటి జీవన విధానంతో పోల్చి చెబుతారు.
- స్థానికంగా గ్రామపంచాయితీ, నగర సంస్థలు నిర్వహించే విధులను చెబుతారు.
- బాలికలకు సంబంధించి తమ ప్రాంతంలో ఏయే సందర్భాలు, ప్రదేశాలలో వివక్షతను గురవుతున్నారో చెబుతారు.

## V. పటనైపుణ్యాలు

- సమతల ఉపరితలంపై దిక్కులను గుర్తిస్తారు. అలాగే ప్రపంచ పటంలో ఖండాలు, మహాసముద్రాలను గుర్తిస్తారు.
- గ్లోబుపై అక్షాంశ, రేఖాంశాలను గుర్తిస్తారు.
- సాంకేతిక చిహ్నాలను ఉపయోగించి, ఇతర పటాలను, స్కేలు, దిక్కులు లక్షణాలతో గీయగల్గుతారు.
- తెలంగాణ పటంలో పర్వతాలు, పీఠభూములు, మైదానాలు, నదులు లాంటి భౌగోళిక స్వరూపాలను గుర్తిస్తారు.
- తెలంగాణ, భారతదేశ పటాలను గీస్తారు.
- పాఠశాల, జిల్లా పటాలను గీస్తారు.
- ఇంటి నుండి పాఠశాలకు దారి చూపగల్గుతారు.
- భారతదేశ పటంలో నదులు, ముఖ్యపట్టణాలను గుర్తిస్తారు.
- 16 జనపాదాల భారతదేశ పటాన్ని పరిశీలిస్తారు. సూచికల ఆధారంగా విశ్లేషిస్తారు.

- చిహ్నాల ఆధారంగా గ్రామ పంచాయితీ పటాన్ని గీస్తారు. ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి ఎలా వెళ్ళాలో గుర్తులను సూచిస్తారు.
- వేదకాలంలో ప్రజలు స్థిరపడిన ప్రాంతాలను భారతదేశ పటంలో గుర్తిస్తారు. 148 పేజిలో ఇచ్చిన భారతదేశ పటాన్ని విశ్లేషిస్తారు.

## VI. ప్రశంస, సున్నితత్వం

- కొండ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవితాల మెరుగుదల కొరకు కొన్న సూచనలు చేస్తారు.
- నీటి సంరక్షణ, పెంపుదల కొరకు కృషి చేస్తారు. తగిన సూచనలు చేస్తారు.
- నీటి సంరక్షణ ఆవశ్యకతను తెలిపే నినాదాలు తయారుచేస్తారు.
- ఒటు హక్కు ఉంటే ఎటువంటి వ్యక్తిని ఎన్నుకుంటారో చెబుతారు.
- సంస్కృతి, మరియు శాస్త్రరంగాలకు భారతదేశం అందించిన సేవలను అభినందించగల్గుతారు.
- అన్ని మతాల సారాంశం ఒక్కటే అని తెలిపే పోస్టర్‌ను తయారుచేస్తారు.
- రైతుల సమస్యల పరిష్కారం కొరకు సూచనలు చేస్తారు. తగిన సహాయం చేస్తారు.
- బాలికల విద్య గురించి చైతన్యం కలిగించడాన్ని కొన్ని నినాదాలు రాస్తారు.
- బాలికల వివక్షతను తగ్గించడానికి కొన్ని సూచనలు చేస్తారు.
- బాలికల విద్య ప్రాముఖ్యతను గుర్తించి, విశ్లేషిస్తారు. ప్రోత్సాహక కార్యక్రమాల్లో పాల్గొంటారు.
- సామాజిక సమస్యలైన పర్యావరణం, బాలికల విద్య వంటి అంశాలపై నినాదాలు పోస్టర్స్ తయారుచేస్తారు.
- ప్రజలను చైతన్యవంతం చేయడానికి నినాదాలు, కరపత్రం, పోస్టర్ తయారుచేస్తారు.
- సామాజిక సమస్యల పట్ల స్పందిస్తారు. తమ బాధ్యతలను గుర్తిస్తారు.
- ఇతరులతో అనగా తోటివారితో కలిసి పనిచేస్తారు. తమ ఆలోచలను పంచుకొంటారు. ఒకరికొకరు సహాయం చేసుకొంటారు. సామూహికంగా చర్చించి తీసుకున్న నిర్ణయాలను గౌరవిస్తారు.

## 7వ తరగతి - సాధించాల్సిన సామర్థ్యాలు / విద్యాప్రమాణాలు

### I. విషయావగాహన

- వివిధ రకాల పటాల ఉపయోగాలు తెలుసుకుంటారు.
- ఋతుపవనాలను వర్గీకరణ చేస్తారు.
- డెల్టా ఏర్పడు విధానాన్ని వివరిస్తారు.
- సముద్రాల చలనాల రకాలు వివరిస్తారు.
- సముద్ర తీరప్రాంత ప్రజల జీవన విధానాన్ని పీఠభూమి ప్రాంత ప్రజల జీవన విధానంలో గల పోలికలు తేడాలు తెలుపుతారు.
- ద్వీపం, ద్వీపకల్పం, అఖాతాలు, గల్ఫ్‌లకు ఉదాహరణలిస్తారు.
- ఆఫ్రికా, యూరప్‌ల శీతోష్ణస్థితులను పోల్చుతారు.
- చేతివృత్తులు క్రమక్రమంగా క్షీణించడానికి గల కారణాలు పేర్కొంటారు.
- కాగితం తయారీలోని వివిధ దశలను వివరిస్తారు.
- వివిధ రకాల రవాణా వ్యవస్థలను వర్గీకరిస్తారు.
- 7వ శతాబ్దం తరువాత వచ్చిన రాజవంశాలను గూర్చి వివరిస్తారు.
- వ్యవసాయాభివృద్ధికి కాకతీయుల సేవను పేర్కొంటారు.
- విజయనగర సామ్రాజ్య పతనానికి గల కారణాలు తెలుపుతారు.
- కాకతీయుల, విజయనగర రాజుల సాహిత్యసేవలో గల తేడాలు పోలికలు వివరించగలరు.
- అక్బర్ పరిపాలనా విధానాలను వివరిస్తారు.
- భారతదేశంలో బ్రిటిష్ పాలనకు దారితీసిన కారణాలేవి.
- రాష్ట్ర శాసనసభలో చట్టాల తయారీ ప్రక్రియను వర్ణిస్తారు.
- జిల్లా కలెక్టర్ విధులను పేర్కొంటారు.
- శాశ్వత కార్మికుని, కాంట్రాక్టు కార్మికుల స్థితి గతులతో పోల్చండి.
- వివిధ రకాల గ్రామదేవతలను పూజించే విధానాన్ని వర్ణిస్తారు.
- పూర్వకాలంలో రాజులు కట్టడాల నిర్మాణానికి ఎందుకు ప్రాముఖ్యతనిచ్చారో కారణాలు ఊహించి వ్రాస్తారు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం

- 17వ పేజిలో : ఒకవేళ చెట్లు లేనట్లయితే .... నిరోధించవచ్చు. పై పేరాని విశ్లేషించి దానిపై తన అభిప్రాయాన్ని తెలియచేస్తాయి.
- 63వ పేజిలో - యూరోపియన్‌లు మొదట .... రాకుండా చేశారు. పేరాగ్రాఫ్ చదివి యూరోపియన్‌లను అడ్డుకోవడంలో ఆఫ్రికా ప్రజల ప్రయత్నంను వాఖ్యానిస్తారు.
- 130వ పేజి ..... చాలా ప్రాంతాల్లో ..... వ్యవహరించేవారు. చదివి మొగలుల పన్నుల విధానాన్ని సమర్థిస్తారో అన్న దానికి జవాబు వ్రాస్తారు.

## III. సమాచార నైపుణ్యాలు

- సముద్రమట్టం నుండి వివిధ పట్టణాల ఎత్తు సమాచారాన్ని సేకరిస్తారు.
- ఈ సం॥రం తమ గ్రామంలో కురిసిన వర్షపాతాన్ని నమోదు చేస్తారు.
- 28వ పేజిలోని భూగర్భజల మట్టం బార్‌గ్రాఫ్‌ను విశ్లేషించి వ్రాస్తారు.
- యూరప్‌ఖండంలోని నదులు ఏ దేశాల గుండా ప్రవహిస్తున్నాయో పట్టిక రూపొందిస్తారు.
- తమ గ్రామంలో వివిధ చేతువృత్తుల వివరాలను సేకరించి నమోదు చేస్తారు.
- వివిధ రవాణా వ్యవస్థలకు ఉపయోగబడే వివిధ వాహనాల సమాచార పట్టిక రూపొందిస్తారు.
- మొగల్ పాలకులు జీవితకాలం వారి ప్రాముఖ్యతను తెలిపే చార్టు తయారుచేయుట.
- ఇటీవల జరిగిన రాష్ట్రశాసన సభ ఎన్నికల ఫలితాలను గమనించి వివిధ రాజకీయ పార్టీలు గెలుపొందిన స్థానాలను తెలిపే బార్/ పైగ్రాఫ్‌ను గీయుట.
- తమ ప్రాంతంలో కుల వ్యవస్థకై పోరాడిన ఇతర సంఘుసంస్కర్తల వివరాలను సేకరించి నమోదు చేస్తారు.

## IV. సమకాలీన / సామాజిక అంశాల పట్ల ప్రతిస్పందన

- వారి ప్రాంతంలో అధిక అత్యల్ప వర్షపాతం పొందడానికి గల కారణాలను అన్వేషిస్తారు.
- తమ ప్రాంతంలో చెరువులు కనుమరుగువడానికి గల కారణాలు చెపుతారు.
- తమ ప్రాంతంలో భూగర్భజలం పెరగడానికి తగిన సూచనలు చేస్తారు.
- ప్రస్తుతం చెరువులు, భూగర్భజల పెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు పేర్కొంటారు.

## V. పటనైపుణ్యాలు

- భారతదేశ భౌతిక పటం పరిశీలించి మైదానాలు పీఠభూములు, పర్వతాల గురించి తెలుసుకుంటారు.

- తెలంగాణ, భారతదేశ అవుట్‌లైన్ పటాన్ని గీస్తారు.
- 10వ పేజిలోని భారతదేశంలోని ఋతుపవనాల పటం పరిశీలించి నైఋతి ఋతుపవనాల దిశ, వ్యాప్తిని వివరిస్తారు.
- భారతదేశం, తెలంగాణ పటంలో కొన్ని ముఖ్యమైన పట్టణాలు ప్రాంతాలు, భౌగోళిక స్వరూపాలు, నదులు తీరప్రాంతాలను గుర్తిస్తారు.
- ప్రపంచపటంలో మహాసముద్రాలను గుర్తిస్తారు.
- 12వ పేజిలోని యూరప్‌ఖండం ఉనికి పటం చూసి యూరప్ సరిహద్దులు వ్రాయగలుగుతారు.
- యూరప్ ఖండంలో వివిధ దేశాలు, నదులు గుర్తిస్తారు.
- ప్రపంచపటంలో ఆఫ్రికా ఖండాన్ని గుర్తిస్తారు.
- 101వ పేజిలోని 7-12 శతాబ్దాల నాటి ముఖ్యరాజ్యాలు పటం పరిశీలించి వివిధ రాజ్యాల సరిహద్దులు గురించి వ్యాఖ్యానిస్తారు.
- 140వ పేజిలోని క్రీ.శ. 1770 నుండి 1857 నాటి భారతదేశం పటాన్ని మార్పులను వివరిస్తారు.

## VI. ప్రశంస, సున్నితత్వం

- ప్రస్తుతం మానవ జీవనంలో మ్యాపుల పాత్రను వివరిస్తారు.
- వరదల వల్ల జరిగే నష్టాలను ఎలా తగ్గించాలో సూచనలు, సలహాలు ఇవ్వగలుగుతారు.
- నీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతారు.
- నీటి పొదుపుపై నినాదాలు, పోస్టర్‌లు తయారు చేయగలరు.
- పండ్లతోటల పెంపకంపై మధ్యధరా శీతోష్ణస్థితి ప్రభావాన్ని వివరిస్తారు.
- చేనేత వస్త్ర పరిశ్రమలో మధ్యవర్తకుల పాత్రను వివరిస్తారు.
- బాలలను ఫ్యాక్టరీలలో నియమించబడ్డారని తెలుసుకున్నప్పుడు నీవు ఏ చర్యలు తీసుకుంటారో తెలుపుతారు.
- మానవ జీవనంలో రవాణా వ్యవస్థ ప్రాధాన్యతను వివరించగలరు.
- సాహిత్యానికి కాకతీయులు చేసిన సేవలు అభినందిస్తారు.
- శ్రీకృష్ణదేవరాయుల ఘనతను వివరించగలుగుతారు.
- 1857 తిరుగుబాటులో ఝాన్సీలక్ష్మీభాయి పాత్రను
- నీవే ఒక కలెక్టర్ / గ్రామ రెవిన్యూ అధికారి అయితే చట్టాలను ఏ విధంగా అమలు చేస్తారో వివరిస్తారు.

# 8వ తరగతి - సాధించాల్సిన సామర్థ్యాలు / విద్యాప్రమాణాలు

## I. విషయావగాహన

- పటాలు కాలక్రమేణా మార్పు చెందిన విధానాన్ని వివరిస్తారు.
- ఉష్ణోగ్రతా విస్తరణకు గల కార్యక్రమాలను చెబుతారు.
- భూగోళం వేడెక్కడానికి గల కారణాలను చెబుతారు.
- భూభ్రమణం, భూపరిభ్రమణంకు గల తేడాలను చెబుతారు.
- భూమధ్యరేఖా ప్రాంతానికి, ధృవ ప్రాంతానికి మధ్యగల తేడాలు చెబుతారు.
- వివిధ రకాల అడవుల గురించి, అటవీ హక్కుల చట్టం -2006 గురించి వివరిస్తారు.
- పర్యావరణం మరియు జీవన విధానం మీద జనుల తవూకం యొక్క ప్రభావాన్ని వివరిస్తారు.
- ద్రవ్యం యొక్క పరిణామక్రమాన్ని చెలియజేస్తారు.
- ద్రవ్యాన్ని వర్గీకరిస్తారు.
- ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ఉదాహరణలిస్తారు.
- వ్యవసాయరంగంలో సాంకేతిక పరిజ్ఞానం చూపే ప్రభావాన్ని వివరిస్తారు.
- భూమి శిస్తు వసూలు విధానాలను వర్గీకరిస్తారు.  వాటి మధ్యతేడాలను చెబుతారు.
- నిజాం పాలన అంతం కొరకు తెలంగాణ సాయుధపోరాటం చేసిన కృషిని వివరిస్తారు.
- రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన ఆదర్శాలను వివరిస్తారు.
- లోక్‌సభ, రాజ్యాంగం ఎన్నిక విధానాన్ని పోలుస్తారు.
- సివిల్, క్రిమినల్ కేసుల మధ్యగల పోలికలు, తేడాలు తెలుపుతారు.
- పేదిరికానికి, సమాజిక అసమానత్వానికి గల కారణాలు తెల్పుతారు.
- సమాచార హక్కు చట్టంని వివరిస్తారు.
- వివిధ పంఘు సంస్థల సంస్కరణలను వివరిస్తారు.
- సినిమా - నాటకానికి గల తేడాలను గుర్తిస్తారు.
- ప్రకృతి వైపరీత్యాలకు గల కారణాలు, వాటి మధ్యగల తేడాలు తెలుపుతారు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం

- 47వ పేజిలోని "బయటవాళ్ళు రావడం వల్ల ఎస్కిమోలకు .... ఈ రోగాలు చాలా ప్రమాకరంగా మారాయి" అనే పేరాను చదివి యూరోపియన్ల రాకపై అభిప్రాయం చెబుతారు.
- పేజి నెం. 57లోని "స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో గిరిజన ప్రజలను .... పని అవలించేలా చేయాలా అని జాతీయ నాయకులు చర్చించారు" అనే జాతీయ నాయకుల చర్చపై అభిప్రాయాలు చెబుతారు.
- పేజి నెం. 66లోని "పర్యావరణ, భద్రతా అంశాలు .... పట్టించుకోకుండా .... దీర్ఘకాల సుస్థిరతకు భంగం కలుగుతుంది. పేరాలోని ఎక్కువ ఖనిజాల తవ్వకాన్ని మీరు సమర్థస్తున్నారా? లేదా అనే దానికి కారణాలు చెబుతారు.
- పేజి నెం. 195లోని "ఆకలి భరించడం చాలా బాధాకరంగా ...... తీసుకోకపోతే కాలరీల లోపానికి గురవుతారు". ఈ పేరాకై అభిప్రాయాన్ని చెబుతారు.

## III. సమాచార నైపుణ్యాలు

- వార్తాపత్రికల, టి.వి న్యూస్ సహకారంతో రాష్ట్రంలోని వివిధ పట్టణాల ఉష్ణోగ్రతను తెలుసుకొని విశ్లేషిస్తాడు.
- వివిధ నెలలో కొన్ని పట్టణాల ఉష్ణోగ్రతను పట్టిక రూపంలో నమోదు చేస్తారు.
- వివిధ వార్తాపత్రికలలో వచ్చిన సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాన్ని నమోదు చేస్తారో.
- అడవులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి విశ్లేషిస్తాడు.
- బ్యాంకు కార్యకలాపాలకు సంబంధించి ఒక అధికారిని ఇంటర్వ్యూ చేసి దత్తాంశాన్ని సేకరిస్తారు.
- స్థానిక ఆరోగ్య కార్యకర్తను కలిసి అమలు చేసే కార్యక్రమాల సమాచారాన్ని సేకరిస్తారు.
- వ్యవసాయరంగంలో యంత్రాల వినియోగానికి సంబంధించిన పట్టిక, గ్రాఫ్‌లు విశ్లేషిస్తారు.
- జాతీయోద్యమకాలంలో జరిగిన వివిధ ఉద్యమాల టైమ్‌లైన్ చార్టు గీస్తారు.
- 2014 ఎన్నికల ఫలితాల పట్టికను సేకరించి విశ్లేషిస్తారు.

## IV. సమకాలీన / సామాజిక అంశాల పట్ల ప్రతిస్పందన

- తమ ప్రాంతంలో నమోదు అయ్యే ఉష్ణోగ్రతలను పరిశీలించి అధిక / అల్ప ఉష్ణోగ్రతలకు గల కారణాలను తెలుపుతారు.
- తమ ప్రాంతంలో పండే పంటలకు, కాలాలకు గల మధ్య సంబంధాలను వివరిస్తాడు.

- తమ ప్రాంతంలో చెట్లసంఖ్య రోజురోజుకి తగ్గిపోతుండటానికి గల కారణాలు అన్వేషిస్తారు.
- స్థానికంగా యంత్రాల వాడకం వల్ల వ్యవసాయరంగంలో ఉపాధి కోల్పోవడానికి గల కారణాలను అన్వేషిస్తాడు.
- స్థానికంగా జరిగిన ఉద్యమాలను గురించి తెలుపుతారు.

## V. పటనైపుణ్యాలు

- భారతదేశపటము, తెలంగాణ పటములను గీయగలుగుతారు.
- భారతదేశపటములో అధిక/అల్ప ఉష్ణోగ్రతల పట్టణాల / ప్రాంతాలు గుర్తించగలుగుతారు.
- ప్రపంచ పటములో ధ్రువప్రాంతం విస్తరించిన ఖండాలు / దేశాలు గుర్తించగలుగుతారు.
- జాతీయోద్యమం కాలంలో భారతదేశంలో జరిగిన సంఘటనల ప్రాంతాలను గుర్తిస్తారు.
- ప్రపంచపటంలో మొదట ప్రపంచ యుద్ధానికి కారణమైన దేశాలను గుర్తిస్తారు.
- సాంఘిక, తమ సంస్కరణలకు పాటుపడిన వారి జన్మస్థానాలను, రాష్ట్రాలను గుర్తిస్తారు.
- తెలంగాణ రాష్ట్రంలో స్థానికంగా ఉండే కళారూపాలు ప్రదర్శించే జిల్లాలను గుర్తిస్తారు.

## VI. ప్రశంస, సున్నితత్వం

- ధృవ ప్రాంతాల ప్రజల జీవన విధానాన్ని ప్రశంసిస్తారు.
- అడవుల నరికివేతను నివారించడానికి సూచనలు చేస్తారు. వారి పాఠశాలలో, పరిసరాలలో చెట్లను నాటుతారు.
- ఖనిజాలు ఎక్కువగా వాడడం వల్ల భవిష్యత్‌లో ఏర్పడే ముప్పును గుర్తిస్తారు. నామరూపాలను సూచిస్తారు.
- గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక మహిళల ఆర్థిక స్వాలంబనను ప్రశంసిస్తారు. ఎదుగుదలకు సూచనలు చేస్తారు.
- ఆరోగ్యంగా ఉండడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటారు. అహకరం తీసుకునేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కొని తీసుకుంటారు.
- జాతీయోద్యమ నాయకులు స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని ప్రశంసిస్తూ వారి నుండి స్ఫూర్తి పొందుతారు.
- స్వాతంత్ర్యోదమ నాయకుల గొప్ప లక్షణాలను గుర్తించి, వాటిని అలవర్చుకుంటారు.
- సాంఘిక, మతసంస్కరణోద్యమ నాయకుల కృషిని ప్రశంసిస్తారు. వారు సూచించిన బాటలో నడుస్తారు. సాంఘిక దురాచారాలను వ్యతిరేకిస్తారు.

## 9వ తరగతి - సాధించాల్సిన సామర్థ్యాలు / విద్యాప్రమాణాలు

### I. విషయావగాహన

- విద్యార్థులు విశ్వ ఆవిర్భావం గురించి వివరిస్తారు.
- భూమి అంతర్గత నిర్మాణం గురించి వర్ణిస్తారు.
- అక్షాంశ, రేఖాంశాల మధ్య తేడాలు గుర్తిస్తారు.
- భూమి ఆవరణలు వర్గీకరిస్తారు.
- శిలా శైథిల్యం, క్రమక్షయం మధ్యగల పోలికలు, తేడాలు గుర్తిసార్తు.
- మహాసముద్రాల లవణీయతకు గల కారణాలు పేర్కొంటారు.
- పవనాలను వర్గీకరిస్తారు.
- వాతావరణం - శీతోష్ణస్థితి మధ్యగల సంబంధాన్ని గుర్తిస్తారు.
- అడవులను వర్గీకరించి ఒక్కొక్క రకపు అడవులలో పెరిగే వృక్షజాతులను ఉదాహరణలిస్తారు.
- పంటలను వర్గీకరిస్తారు. ఆహార, వాణిజ్య పంటలకు ఉదాహరణలిస్తారు.
- వ్యవసాయాభివద్ధిలోని వివిధ దశలను వివరిస్తారు.
- పరిశ్రమలకు కావలసిన మౌళిక అవసరాలను గుర్తిస్తారు.
- సేవారంగ కార్యకలాపాలకు ఉదాహరణలిస్తారు.
- సేవారంగం యొక్క ప్రాముఖ్యతను వర్ణిస్తారు.
- బ్యాంకుల యొక్క విధులను వివరిస్తారు.
- ఋణం పొందడం వల్ల కలిగే లాభనష్టాలను వివరిస్తారు.
- ధరల పెరుగుదల జీవన ప్రమాణాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో వివరించగలుగుతారు.
- వివిధ రకాల పన్నులను వర్గీకరిస్తారు.
- మానవతా వాదం, వాస్తవికతా వాదం మధ్యగల పోకడలు తేడాలు వివరిస్తారు.
- అచ్చు యంత్రం వలన యూరప్‌లో కలగిన మార్పులు గుర్తిస్తారు.

- సముద్ర మార్గాల అన్వేషణకు దారితీసిన పరిస్థితులను వివరిస్తారు.
- ఇంగ్లాండు మహోన్నత విప్లవానికి కారణాలు పేర్కొంటారు.
- ఫ్రాన్స్ విప్లవం యొక్క వివిధ దశలను వివరిస్తారు.
- జర్మనీ, ఇటలీ ఏకీకరణ తీరును పోల్చుతారు.
- లుద్దిజం – సామ్యవాదం మధ్యగల తేడాలు పేర్కొంటారు.
- ఆసియా దేశాలలో వలసపాలన తీరును గురించి వ్రాస్తారు.
- వివిధ రకాల ప్రాథమిక హక్కులను వివరిస్తారు.
- మానవ హక్కుల ప్రాముఖ్యతను గుర్తిస్తారు.
- ప్రజాస్వామ్యం విధానాన్ని పెంపొందించటానికి కావలసిన అంశాలను పేర్కొంటారు.
- బాలల మహిళల హక్కులను వివరిస్తారు.
- లైసన్స్ పొందటానికి సమర్పించాల్సిన ధృవ పత్రాలను గురించి తెలుసుకుంటారు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం

- పేజి 52లో 2వ పేరాలోని “అనేక పరిశ్రమలు లోహాలు.... చేరుకునే అకాశముంది”. భాగాన్ని చదివి వ్యాఖ్యానిస్తారు.
- 70వ పేజిలోని నేల సారం, భూగర్భజలం ..... సమస్యలచే ఎదుర్కొంటున్నాయి. పేరాగ్రాఫ్ చదివి తన అభిప్రాయాన్ని వివరిస్తారు.
- 99వ పేజిలోని ‘ఉపాధి అవకాశాల కొరత’ .... క్రింద గల మొదటి పేరాను చదివి తమ అభిప్రాయాన్ని తెలుపుతారు.
- 151వ పేజిలోని ‘మహిళల ఆకాంక్షలు’ శీర్షిక క్రిందగల మొదటి పేరాను చదివి మహిళల స్థితిగతులపై వ్యాఖ్యానిస్తారు.
- 199 పేజిలోని బొగ్గుగనులు .... బరువులు మోసేవాళ్ళు పేరాగ్రాఫ్ చదివి బాలకార్మికులను ఫ్యాక్టరీలలో వినియోగించడంపై తమ అభిప్రాయాన్ని తెలుపుతారు.

## III. సమాచార నైపుణ్యాలు

- వివిధ దేశాలలో ఉన్న అగ్నిపర్వతాల సమాచారాన్ని సేకరిస్తారు.
- 28వ పేజిలోని పట్టికను విశ్లేషిస్తారు.
- వాతావరణంలోని వివిధ పొరలు వాటి ఎత్తు, ప్రత్యేకతలతో ఒక పట్టికను తయారుచేస్తారు.
- ఏఏ దేశాలలో ఏరకమైన అడవులు కలవో పట్టికను రూపొందిస్తారు.
- 65వ పేజిలోని "వ్యవసాయదారులు – వ్యవసాయ కూలీలు" గ్రాఫ్‌ను విశ్లేషిస్తారు.
- 69వ పేజిలోని ఆహారధాన్యాల ఉత్పత్తి గ్రాఫ్ విశ్లేషిస్తారు.
- 87వ పేజిలోని పరిశ్రమలలో ఉపాధి 'పై' గ్రాఫ్‌ను విశ్లేషిస్తారు.
- 100వ పేజిలోని పట్టికను విశ్లేషించి ప్రభుత్వ ప్రవేట్ ఉద్యోగాలలో గల వ్యత్యాసాన్ని వ్రాయగలరు.
- 112వ పేజిలోని పట్టిక, గ్రాఫ్‌లను విశ్లేషణ చేసి, వాటిపై 10 వాక్యాలు వ్రాస్తారు.
- వారి కుటుంబ బడ్జెట్‌ను పట్టిక రూపంలో తయారు చేస్తారు.
- ఫ్రెంచి విప్లవం యొక్క వివిధ దశలను ఫ్లో చార్టు కాలమాన పట్టిక రూపంలో తయారుచేస్తారు.
- నూతన యంత్రాల ఆవిష్కరణ, కాలం, ఆవిష్కరణ వివరాలతో పట్టిక రూపొందిస్తారు.
- ఆదివాసీల తిరుగుబాట్లకు సంబంధించి పట్టిక రూపొందిస్తారు.
- 254 పేజిలోని ఆదాయ అసమానతలకు సంబంధించిన పట్టికను విశ్లేషిస్తారు.

## IV. సమకాలీన / సామాజిక అంశాల పట్ల ప్రతిస్పందన

- తమ ప్రాంతంలో నమోదు అయ్యే ఉష్ణోగ్రతలను పరిశీలించి అధిక / అల్ప ఉష్ణోగ్రతలకు గల కారణాలను తెలుపుతారు.
- తమ ప్రాంతంలో పండే పంటలకు, కాలాలకు గల మధ్య సంబంధాలను వివరిస్తాడు.
- తమ ప్రాంతంలో చెట్లసంఖ్య రోజురోజుకి తగ్గిపోతుండటానికి గల కారణాలు అన్వేషిస్తారు.
- స్థానికంగా యంత్రాల వాడకం వల్ల వ్యవసాయరంగంలో ఉపాధి కోల్పోవడానికి గల కారణాలను అన్వేషిస్తాడు.
- స్థానికంగా జరిగిన ఉద్యమాలను గురించి తెలుపుతారు.

## V. పటనైపుణ్యాలు

- భారతదేశపటము, తెలంగాణ పటములను గీయగలుగుతారు.
- భారతదేశపటములో అధిక/అల్ప ఉష్ణోగ్రతల పట్టణాల / ప్రాంతాలు గుర్తించగలుగుతారు.
- ప్రపంచ పటములో ధ్రువప్రాంతం విస్తరించిన ఖండాలు / దేశాలు గుర్తించగలుగుతారు.
- జాతీయోద్యమం కాలంలో భారతదేశంలో జరిగిన సంఘటనల ప్రాంతాలను గుర్తిస్తారు.
- ప్రపంచపటంలో మొదట ప్రపంచ యుద్ధానికి కారణమైన దేశాలను గుర్తిస్తారు.
- సాంఘిక, తమ సంస్కరణలకు పాటుపడిన వారి జన్మస్థానాలను, రాష్ట్రాలను గుర్తిస్తారు.
- తెలంగాణ రాష్ట్రంలో స్థానికంగా ఉండే కళారూపాలు ప్రదర్శించే జిల్లాలను గుర్తిస్తారు.

## VI. ప్రశంస, సున్నితత్వం

- ధృవ ప్రాంతాల ప్రజల జీవన విధానాన్ని ప్రశంసిస్తారు.
- అడవుల నరికివేతను నివారించడానికి సూచనలు చేస్తారు. వారి పాఠశాలలో, పరిసరాలలో చెట్లను నాటుతారు.
- ఖనిజాలు ఎక్కువగా వాడడం వల్ల భవిష్యత్‌లో ఏర్పడే ముప్పును గుర్తిస్తారు. నామరూపాలను సూచిస్తారు.
- గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక మహిళల ఆర్థిక స్వాలంబనను ప్రశంసిస్తారు. ఎదుగుదలకు సూచనలు చేస్తారు.
- ఆరోగ్యంగా ఉండడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటారు. అహకరం తీసుకునేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కొని తీసుకుంటారు.
- జాతీయోద్యమ నాయకులు స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని ప్రశంసిస్తూ వారి నుండి స్ఫూర్తి పొందుతారు.
- స్వాతంత్ర్యోదమ నాయకుల గొప్ప లక్షణాలను గుర్తించి, వాటిని అలవర్చుకుంటారు.
- సాంఘిక, మతసంస్కరణోద్యమ నాయకుల కృషిని ప్రశంసిస్తారు. వారు సూచించిన బాటలో నడుస్తారు. సాంఘిక దురాచారాలను వ్యతిరేకిస్తారు.

## 10వ తరగతి - సాధించాల్సిన సామర్థ్యాలు / విద్యాప్రమాణాలు

### I. విషయావగాహన

- భారతదేశ ఉనికి, భౌగోళిక స్వరూపాలు, దీవులు, ఆదాయ భావనలు, మానవాభివృద్ధి భావనలు, ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, ఉపాధి అవకాశాలు, వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు. శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితం చేయు అంశాలు, భారతదేశ కాలాలు, ఋతుపవనాలు, భారతదేశంలోని హిమాలయ, ద్వీపకల్పనదులు, జనాభా, జనసాంద్రత, నివాస ప్రాంతాల వ్యవస్థికరణ, పట్టణీకరణ సమస్యలు, ప్రజల వలసలు, ఉత్పత్తుల నిర్వహణ, రాజ్యాంగ నిర్మాణం, దేశవిభజన, విప్లవ కారణాలు, ప్రపంచ యుద్ధాలు, యూ.ఎన్.ఓ, పచ్ఛన్న యుద్ధాలు సైనిక ఒప్పందాలు, తెలంగాణ ప్రజల వైవిధ్యత గురించి వివరిస్తారు.
- భారతదేశ భౌగోళిక స్వరూపాలు, నదులు, ఋతుపవనాలు, హక్కులు, ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, వలసతీరులు వర్గీకరిస్తారు.
- అక్షాంశాలు - రేఖాంశాలు, శీతోష్ణస్థితి - వాతావరణస్థితి, గ్రామీణ పట్టణవలసలు, లోక్ అదాలత్ -న్యాయ స్థానాలకు, మైరాపైబీ ఉద్యమాలు, 1969-ఉద్యమం-1990 తెలంగాణ ఉద్యమాలకు పోలికలు, తేడాలను చెబుతారు.
- సామాజిక ఉద్యమాలలో సాధారణ ప్రజల పాత్ర, సామాజిక సమనత్వం, అసమానత్వం, దురంకాపూరిత జాతీయవాదం, సామ్రాజ్యవాదం, మిలటరీవాదం, తెలంగాణ కుండలికాలు, పండుగలకు ఉ దాహరణలిస్తారు.

### II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం

- పేజినెం. 17 రెండవ పేరాలోని ఐదు వాక్యాలపై వాఖ్యానిస్తారు.
- పేజినెం. 25లోని 5వ పేరాలోని ఆడపిల్లల పట్ల వివక్షత గురించి అభిప్రాయాలు చెబుతారు.
- పేజి నెం. 81వ పేజీలోని రెండవ పేరా జనాభా పెరుగుదల గురించి వ్యాఖ్యానిస్తారు.
- 137వ పేజిలోని 3వ పేరాలోని విదేశ వాణిజ్యంపై అభిప్రాయం చెబుతారు.
- పేజి నెం. 189లోని మొదటి పేరా అయిన మహిళలకు ఓటు హక్కు గురించి తన అభిప్రాయాలు చెప్తారు.

- పేజి నెం. 258లో రెండవ పేరాలోని వ్యవసాయ రంగంలోని మార్పులను గురించి అభిప్రాయాలు చెబుతారు.

## III. సమాచార నైపుణ్యాలు

- వివిధ వర్గాల ప్రజలు, అభివృద్ధి లక్ష్యాల పట్టిక చదివి దాని పూర్తిచేస్తారు.
- వ్యవసాయం, పరిశ్రమలు, సేవరంగాలలో వారీగా స్థూలజాతీయోత్పత్తి విశ్లేషిస్తారు.
- భారతదేశంలో వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల వివరాలను విశ్లేషిస్తారు.
- క్లైమో గ్రాఫ్‌ల ఆధారంగా పట్టికను పూర్తిస్తారు. విశ్లేషిస్తారు.
- భారతదేశ జనాభా పెరుగుదల, వివిధ రాష్ట్రాలలో లింగ నిష్పత్తులను విశ్లేషిస్తారు.
- యుద్ధ మరణాల బార్‌గ్రాఫ్‌ను విశ్లేషిస్తారు.
- వివిధ ఎన్నికలలో రాజకీయ పార్టీలు పొందిన సీట్ల వివరాలను విశ్లేషిస్తారు.

## IV. సమకాలీన / సామాజిక అంశాల పట్ల ప్రతిస్పందన

- భోపాల్ గ్యాస్ దుర్ఘటన మానవ తప్పిద విపత్తులపై ప్రశ్నిస్తారు.
- భూగోళం వేడెక్కడం వల్ల కలిగే పరిణామాలను ఊహిస్తారు.
- ప్రపంచ యుద్ధాల వల్ల కలిగే నష్టాలను తెలుసుకొని నివారణకు సూచనలిస్తారు.
- పర్యావరణ సమస్యలకు కారణాలు ఊహిస్తారు.
- ప్రపంచీకరణ ప్రభావం వల్ల భవిష్యత్తులో జరిగే లాభనష్టాలను ఊహిస్తారు.

## V. పటనైపుణ్యాలు

- భారతదేశ భౌగోళిక స్వరూపాలైన పర్వతాలు, పీఠభూములు, మైదానాలను పటంలో గుర్తిస్తారు.
- ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్న దేశాలను ప్రపంచ పటంలో గుర్తిస్తారు.
- భారతదేశంలో వలసల తీరును విశ్లేషిస్తారు.
- భారతదేశంలో హిమాలయాలు, పశ్చిమ కనుమలను గుర్తించండి.
- తెలంగాణ పటంలో జిల్లాలను గుర్తిస్తారు.

- 1942లో జపాన్ నియంత్రణల గల దేశాలను గుర్తిస్తారు.
- ప్రపంచ పటంలో జనాభాను విశ్లేషిస్తారు.
- సామాజిక ఉద్యమాలు జరిగిన ప్రదేశాలను ప్రపంచపటంలో గుర్తిస్తారు.

## VI. ప్రశంస, సున్నితత్వం

- అడవులు, జంతువులు సంరక్షణకు చెందిన పోస్టర్లను తయారుచేస్తారు.
- ప్రపంచీకరణ గురించి కరపత్రం తయారుచేస్తారు.
- పర్యావరణం, ప్రపంచీకరణ, జనాభా పెరుగుదల, ఆహారభద్రత గురించి ప్రజలను చైతన్యం చేయడానికి కొన్ని నినాదాలు రాస్తారు.
- భూగర్భ జలాలు అందరికీ చెందిన వనరులు – నీటి పొదుపు గూర్చి పోస్టర్లు తయారుచేస్తారు.
- పాఠశాలలో, ఇంటిలో పొదుపును పాటిస్తారు.
- వ్యవసాయ రంగంలో పంటలను పండించే రైతుల పాత్రను గురించి ప్రశంసిస్తారు. వారిని గౌరవిస్తారు.
- ప్రమాదాలు జరిగినప్పుడు సహాయం చేస్తారు.
- ప్రజల జీవన విధానాలలోని వైవిధ్యతను గుర్తించి ప్రశంసిస్తారు.
- సమకాలీన సామాజిక సమస్యల పట్ల చైతన్యం కలిగి ఉండి ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకొంటారు.
- ఇతరులతో అనగా తోటివారితో కలిసి పనిచేస్తారు. తమ ఆలోచలను పంచుకొంటారు. ఒకరికొకరు సహాయం చేసుకొంటారు. సామూహికంగా చర్చించి తీసుకున్న నిర్ణయాలను గౌరవిస్తారు.
- ప్రజాస్వామ్యాన్ని ప్రశంసించగలుగుతారు. ప్రజాస్వామ్య విలువలను అలవరచుకొంటారు.
- సామాజిక ఆస్తులను, ప్రభుత్వ ఆస్తుల ప్రాధాన్యతను గుర్తిస్తారు. వీటి గురించి ఇతరులకు చైతన్యాన్ని కలిగిస్తారు. వీటిని కాపాడడానికి అవసరమైన కార్యక్రమాలలో పాల్గొంటారు.
- ప్రజల హక్కులను, బాధ్యతలను అర్థం చేసుకొంటారు. సమాజంలో పౌరులుగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికి ఉద్యుక్తులౌతారు.